క్లుప్తంగా

ఇకపై ప్రతినెలా విద్యుత్ బిల్లులు

సత్తుపల్లి: సత్తుపల్లి డివిజన్‌లోని అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులకు ప్రతి రెండు నెలలకు బదులుగా ఈ నెల నుంచి ప్రతి నెల బిల్లులు ఇవ్వబడతాయని సత్తుపల్లి డీఈఈ ఎల్.రాములు శుక్రవారం విలేకరులకు తెలిపారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి విద్యుత్‌శాఖకు సహకరించాలని కోరారు. అదే విధంగా తగినంత సెక్యూరిటీ డిపాజిట్ లేని గృహ విద్యుత్ వినియోగదారుల బిల్లుల్లో అదనంగా డిపాజిట్ రూపంలో చెల్లించాల్సిన రుసుము వస్తుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అదనపు డిపాజిట్‌ను కూడా బిల్లుతో పాటు చెల్లించాలని కోరారు.

క్యూస్పైడర్స్ కంపెనీకి 'మిస్ట్' విద్యార్థులు



ఉద్యోగాలకు ఎంపికైన వారితో యాజమాన్యం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులు 12 మంది హైదరాబాద్ క్యూస్పైడర్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో ఉద్యోగాలు సాధించేలా ఇస్తున్న శిక్షణతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. కాగా, విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, అధ్యాపకులు జాకీర్ హుస్సేన్, డాక్టర్ జి.ఉదయ్‌కిరణ్ భార్గవ్ అభినందించారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

చింతకాని: మండల కేంద్రంలో పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు విజయ అమృత్ కుమార్, మండలాధ్యక్షులు ఎండీ రహీముద్దీన్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు సిరిపురపు రమణ, శ్రీనివాసరావు, అంబటి శాంతయ్య, కిషన్‌రావు, సాధత్ అలీ, నెల్లూరి విజయభాస్కర్, జాటోత్ హర్జా, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద పార్టీలకు అధికారం ఇవ్వొద్దు

కొణిజర్ల: మతోన్మాదపార్టీలను అధికారంలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బాగం హేమంతరావు జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మండలంలోని తనికెళ్లలో శుక్రవారం మాజీ ఎంపీపీ సీపీఐ సీనియర్ నాయకులు పెద సత్యం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఉన్న సత్యం విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వై.బాబు, రమేష్, పీవీరావు, విష్ణుమూర్తి, వెంకన్న, శ్రీను, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఏన్కూరు: మండలంలోని ఇందిరానగర్ కాలనీలో మాజీ జెడ్పీటీసీ కోపెల శ్యామల మామ కోపెల భూషణం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోతు చంద్రావతి శుక్రవారం పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

సత్తుపల్లిటౌన్: మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవటం అందరి బాధ్యత అని సత్తుపల్లి ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. ప్రకృతి హరితదీక్ష 101వ రోజు సందర్భంగా శుక్రవారం స్థానిక గుడిపాడురోడ్‌లోని చైతన్య టెక్నో పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరు ఒక మొక్కనైనా నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, డైరెక్టర్లు రవికుమార్, రాకేష్, ఏసుబాబు, సుజాత, బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణవరపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల ఇరుముడి

బోనకల్: మండలంలోని చిరునోముల గ్రామంలో శుక్రవారం అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీక్షా స్వాములకు రావుట్ల సత్యనారాయణాచారి గురుస్వామి ఇరుముడి కట్టారు. మెట్టెల నాగరాజు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1,000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దీక్షా స్వాములు శబరిమలై తరలివెళ్లారు.

అత్యధికంగా సత్తుపల్లికే నిధులు

- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి
- తల్లాడ, కల్లూరు మండలాల్లో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న మంత్రి పువ్వాడ, ఎంపీలు, ఎమ్మెల్యేలు



తల్లాడ : మల్లవరంలో మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి, పక్కన మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యే సండ్ర తదితరులు



కల్లూరు రూరల్ : రహదారిని ప్రారంభిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి, తదితరులు

తల్లాడ: రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణానికి భారీ స్థాయిలో నిధులు వెచ్చిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వెల్లడించారు. తల్లాడ మండలంలోని మల్లవరం–గంగదేవిపాడు వరకు రూ.9 కోట్లతో నిర్మించనున్న రోడ్డు, రూ.6.40 లక్షలతో నిర్మించనున్న కుర్నవల్లి–ఉమ్మడ దేవరపల్లి రోడ్డు పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మల్లవరం, కుర్నవల్లి గ్రామాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అధ్యక్షతన జరిగిన సభల్లో ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని నియోజకవర్గానికి రూ.20 కోట్లు చొప్పున నిధులు కేటాయించి రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అయితే, సత్తుపల్లి నియోజకవర్గానికి మాత్రం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య విజ్ఞప్తి మేరకు రాష్ట్రంలోనే అత్యధికంగా రూ.50 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కాగా, దేశంలోనే తెలంగాణను మొదటి స్థానంలో నిలిపేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, మన రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు బీజేపీ పాలనలోని ఏ రాష్ట్రంలో కూడా లేవని తెలిపారు. రైతుబంధు, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు, ఉచిత విద్యుత్, తాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోళ్లు చేస్తుండగా, సంక్షేమ పథకాలతో గ్రామాల్లో తలసరి ఆదాయం పెరిగిందని తెలిపారు. కాగా, తొలుత తల్లాడలో బీఆర్‌ఎస్ నాయకులు భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. అలాగే, తల్లాడకు చెందిన నిరుపేద విద్యార్థి కంటే రవికుమార్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.లక్ష ఆర్థికసాయాన్ని మల్లవరంలో అందజేశారు. ఇక మండలంలోని రామానుజవరం పల్లె ప్రకృతి వనంలో ఏర్పాటు చేసిన శివుడి భారీ విగ్రహాన్ని మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సందర్శించి సర్పంచ్ శీలం కోటారెడ్డిని అభినందించారు.

మౌలిక సదుపాయాల కల్పనలో అగ్రగామి..

కల్లూరు రూరల్: మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోందని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. కల్లూరు మండలంలో రూ.10.50కోట్లతో నిర్మించిన చెన్నూరు – రంగాపురం, మద్దునూరు – కుర్నవెల్లి రహదారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి శుక్రవారం సాయంత్రం ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. జిల్లా సైతం అన్ని రంగాల్లో ముందంజలో నిలవగా, మంత్రి అజయ్‌కుమార్, ఎమ్మెల్యే సండ్ర స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారానికి పాటుడపతున్నారని తెలిపారు. కాగా, కల్లూరులో సెంట్రల్ లైటింగ్ కోసం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమాల్లో ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధిరెడ్డి, ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్‌రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు కూరాకుల నాగభూషణం, రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వర్‌రావు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీపీలు దొడ్డా శ్రీనివాసరావు, బీరవెల్లి రఘు జెడ్పీటీసీలు దిరిశాల ప్రమీల, కట్టా అజయ్‌కుమార్‌తో పాటు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దూపాటి భద్రరాజు, దుగ్గిదేవర వెంకట్‌లాల్, దుగ్గిదేవర సామ్రాజ్యం, చందర్‌రావు, పాలెపు రామారావు, కాంతమ్మ, ఎం.డీ.ఇస్మాయిల్, లక్ష్మణ్‌రావు, ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ గంటా శ్రీలత, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, ఏసీపీ రెహమాన్, పీఆర్ ఏఈ అశోక్ తదితరులు పాల్గొన్నారు. కాగా, అధిక వర్షాలతో పంట నష్టపోయినవ రైతులను ఆదుకోవాలని సీపీఎం నాయకులు కల్లూరులో మంత్రులకు విన్నవించారు.

ఈసారి కూడా టికెట్ నాకే...



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాములునాయక్

కారేపల్లి: 'ఈసారి కూడా టికెట్ నాకే.. ఎమ్మెల్యేను నేనే...'అని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన చరిత్ర సృష్టించిన తాను, బీఆర్‌ఎస్ టికెట్‌తో వైరా నుంచి మరోమారు గెలవడం కాయమని తెలిపారు. ఎన్నికలు వస్తున్నందున ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత ఎమ్మెల్యే పార్టీ జెండా ఎగురవేయగా, బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ మాలోతు శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావుతో పాటు పిల్లి వెంకటేశ్వర్లు, తోటకూరి పిచ్చయ్య, దుగ్గినేని శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, అడ్డగోడ ఐలయ్య, మల్లెల నాగేశ్వరరావు, అజ్మీరా వీరన్న, ధరావత్ పాండ్యానాయక్, ధరావత్ మంగీలాల్, గుగులోతు శ్రీను, ఎం.డీ.హనీఫ్, ఇమ్మడి తిరుపతిరావు, భూక్యా కుమార్, వాంకుడోతు నరేష్, పోట్ల శ్రీనివాసరావు, తోటకూరి రాంబాబు, భూక్యా రంగారావు, షేరు, జూపల్లి రాము పాల్గొన్నారు.

12నుంచి రెండు రాష్ట్రాల స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు



ముత్తారెడ్డి

సత్తుపల్లిటౌన్: తెలుగు రాష్ట్రాల స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను ఈనెల 12, 13వ తేదీల్లో మండలంలోని గౌరిగూడెం ఎంఆర్ హబ్‌లో నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి తెలిపారు. అండర్ – 15, 19 బాలుర సింగిల్స్, డబుల్స్, మెన్స్ డబుల్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. కాగా, మెన్స్ డబుల్స్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచే వారికి రూ.55,555, రూ.25,555, అండర్ –15, 19 బాలుర డబుల్స్‌లో ప్రథమ బహుమతిగా రూ.22,222, ద్వితీయ బహుమతిగా రూ.11,111, తృతీయ బహుమతిగా రూ.5,555, బాలుర సింగిల్స్‌లో ప్రథమ బహుమతిగా రూ.11,111, ద్వితీయ బహుమతిగా రూ.5,555, తృతీయ బహుమతిగా రూ.2,222 నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. పేర్ల నమోదు కోసం క్రీడాకారులు 83749 6688 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

యాసంగి సాగుపై అవగాహన



మాట్లాడుతున్న ఏడీఏ బాబురావు

వైరారూరల్: మండలంలోని ఖానాపురం రైతు వేదికలో గన్నవరం క్లస్టర్ పరిధిలోని రైతులకు శుక్రవారం యాసంగి సాగు వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఎంటీయూ 1010, ఆర్ఎన్ఆర్ 15045 వరి రకాలు మండలంలో అధిక సాగు అవుతున్నట్లు వివరించారు. రైతులు పెట్టుబడులు తగ్గించుకునేందుకు వెదజల్లే పద్ధతి, డ్రమ్ సీడర్ విధానాన్ని పాటించాలన్నారు. ఇప్పటికే వానాకాలంలో సాగు చేసిన వరి కోతలు ముగించిన రైతులు పొలాలను దమ్ము చేసుకునే పనుల్లో బిజీగా ఉన్నట్లు వివరించారు. యాసంగిలో సుమారు 1,800 ఎకరాల వరి సాగు చేయనున్నట్లు వివరించారు. ఏడీఏ బాబురావు, ఏఓ పవన్‌కుమార్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్.లాల్ మహమ్మద్, రైతు గ్రామ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, ఏఈఓ సైదులు పాల్గొన్నారు.

పీఎంశ్రీ పథకానికి పాఠశాలల ఎంపిక

ముదిగొండ మండలంలో తొమ్మిది పాఠశాలలు..



ముదిగొండ: గోకినేపల్లి పాఠశాలలో డ్రెయినేజీని పరిశీలిస్తున్న ఎంఈఓ బృందం

ముదిగొండ: మండలంలోని జెడ్పీఉన్నత, మండల పరిషత్ పాఠశాలలు పీఎంశ్రీ పథకం కింద ఎంపికైనట్లు ఎంఈఓ రామాచారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ముదిగొండ, గోకినేపల్లి, బాణాపురం, ఖానాపురం, వెంకటాపురం, వనంవారికిష్టాపురంలోని పాఠశాలలను క్లస్టర్ హెచ్‌ఎంలతో కలిసి ఎంఈఓ పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు, మరమ్మతులు, చేయాల్సిన పనుల వివరాలను సేకరించారు. కార్యక్రమంలో క్లస్టర్ హెచ్చెంలు వెంకట్రామిరెడ్డి, రాంమోహన్‌రావు పాల్గొన్నారు.

కల్లూరు మండలంలో 13 పాఠశాలలు..

కల్లూరు: మండలంలో పీఎం శ్రీ పథకం కింద ప్రాథమికంగా 13 పాఠశాలలు ఎంపిక కాగా ఈ పాఠశాలల వివరాలను ఆన్‌లైన్లో సమర్పించిన డేటా ఆధారంగా ఏడు పాఠశాలలు పాస్ అయినట్లుగా జిల్లా నుంచి వచ్చిన సమాచారం మేరకు ఎంఈఓ ఎస్.దామోదర్ ప్రసాద్, తొలిమెట్టు నోడల్ అధికారి జి.మాధవరావు, చిన్నకోరుకొండి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మార్కులు ముందుగా నారాయణపురం పాఠశాలను సందర్శించారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక, బాలికోన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, కప్పలబంధం ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఆర్‌పీలు శివ, రవీంద్ర పాల్గొన్నారు.

నేడు మంత్రి అజయ్‌కుమార్ పర్యటన

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, బనిగండ్లపాడు, ఎర్రుపాలెం గ్రామాల్లో నేడు రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పర్యటించనున్నారు. మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయ భవన ప్రారంభోత్సవం, బనిగండ్లపాడులో నూతనంగా మంజూరైన ఆస్పత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన, భీమవరంలో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ భవన నిర్మాణం ప్రారంభోత్సవం చేయనున్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, సర్పంచ్ మొగిలి అప్పారావు, మధిర సీఐ మురళీ, ఎస్ఐ సురేష్, సూపరింటెండెంట్ సరిత, తదితరులు పరిశీలించారు.

ఆర్థిక సాయం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి యువభారత్‌శక్తి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సాయం కోసం ఎదురుచూస్తున్న వ్యక్తికి రూ.55వేలు ఆర్థిక సాయం అందించారు. వేంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన నడ్డి సోమయ్య విస్సన్నపేటలో ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నాడు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సాయం కోసం ఎదురు చూస్తున్న అతనికి సోషల్ మీడియా ద్వారా సేకరించిన రూ.55వేలను యువభారత్‌శక్తి సభ్యులు శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి అందించారు.

విద్యార్థులకు రగ్గుల పంపిణీ

సత్తుపల్లి: పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు గిరిజన సంక్షేమ శాఖ హైద్రాబాద్ వారు అందజేసిన రగ్గులను హాస్టల్ వార్డెన్ బాణోత్ రాములు ఆధ్వర్యంలో శుక్రవారం కౌన్సిలర్ గుండ్ర రాఘవేందర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా విద్యార్థులకు ఈ రగ్గులను అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వసతి గృహాల్లోని విద్యార్థులకు అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి పేరు తీసుకురావాలన్నారు.

దివ్యాంగులకు ఆర్టీసీ బస్‌పాస్‌ల పంపిణీ

కల్లూరు రూరల్: కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చలువాది నగేష్, కార్యదర్శి దారా సరేష్ సహకారంతో హైస్కూల్‌లో శుక్రవారం 90మంది దివ్యాంగులకు బస్‌పాస్‌లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చలువాది నగేష్, పోపూరి కృష్ణ, ఆనందరావు, ఆర్టీసీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధి సాధించాలి

చింతకాని: విద్యార్థులు కష్టపడి చదువుతూ విద్యాభివృద్ధిని సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.నర్సింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని చదవాలన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కవికొండల కనకరాజు, బాలపరమేశ్వరీ దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు అందజేసిన పరీక్ష ప్యాడ్లను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ జలీల్‌పాషా, ఐఈఆర్పీ కవికొండల శ్రీనివాస్ కృష్ణారావు, సీఆర్పీ గురవమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

చింతకాని: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు ఎన్నారై మల్లాది చంద్రశేఖర్ అందజేసిన దుప్పట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలీల్ పాషా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ చూయూతను అందించాలని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు అందించిన చంద్రశేఖర్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారావు, ఐఈఆర్పీ కేఎస్ కృష్ణారావు, సీఆర్పీ గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధారం సర్పంచ్ దాతృత్వం




ఇంటిపైకప్పు చేపట్టి నీడనిచ్చిన సర్పంచ్ దంపతులు నల్లంటి ఉదయలక్ష్మి, జానకీరాం

సత్తుపల్లిరూరల్: ఏన్నో ఏళ్లుగా సగంలోనే నిలిచి ఉన్న ఓ నిరుపేద కుటుంబం ఇంటిని సిద్ధారం సర్పంచ్ మానవత్వంతో ఆ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశారు. సత్తుపల్లి మండలం సిద్ధారం పంచాయతీలోని ఎస్టీ కాలనీకి చెందిన పూచి వెంకమ్మ, కొడుకు శివలు నిరుపేదలు, వీరు కూటీపనులకు వెళ్తేనే జీవనం సాగేది. వీరు నివసించేందుకు ఎన్నో ఏళ్లక్రితం చిన్నపాటి ఇంటి నిర్మాణం చేపట్టినా పైకప్పుకు డబ్బులు సరిపోక.. కుటుంబం గడవని పరిస్థితి ఉండటంతో నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేశారు. విషయం తెలిసిన సర్పంచ్ నల్లంటి ఉదయలక్ష్మి, భర్త జానకీరాం చలించిపోయి సొంత డబ్బులతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశారు. దీంతో సర్పంచ్ దంపతులు చేసిన సహకారాన్ని ఎన్నటికీ మర్చిపోలేమని ఆ కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది.

కనీస వేతనం అమలు చేయాలి

సత్తుపల్లిరూరల్: వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం అమలుచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గంగారంలో శుక్రవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ఉపాధిహామీ చట్టం పటిష్టంగా అమలు చేయాలని, పట్టణ ప్రాంతాలకు పనులను విస్తరింపచేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కె.లక్ష్మణ్‌రావు, నారాయణ, దుర్గా, శ్రీనివాసరావు, రాములు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



మధిర: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

మధిర/చింతకాని/ఎర్రుపాలెం/ఏన్కూరు/సత్తుపల్లిరూరల్ /కారేపల్లి: ఆశ కార్యకర్తలు, స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి సీఐటీయూ రాష్ట్ర నాయకుడు శీలం నరసింహారావు, సీఐటీయూ జిల్లా నాయకుడు మదుపల్లి గోపాలరావు, సీఐటీయూ ఎర్రుపాలెం మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు, సీఐటీయూ ఏన్కూరు మండల కార్యదర్శి ఏర్పుల రాములు పిలుపు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ 72 స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించలేదని ఆరోపించారు. వారి సమస్యలను పరిష్కరించకపోగా స్కీం వర్కర్లను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయా మండలాల తహసీల్దార్లకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సృజన, లక్ష్మి, వసంతకుమారి, జ్యోతి, రాధాకృష్ణ, శంకరరావు, చారి, సీఐటీయూ మండల కన్వీనర్ రమణ, ఆశ కార్యకర్తలు కమల, దైవమ్మ, రాంబాయి, అంగన్‌వాడీ కార్యకర్తలు అచ్చమాంబ, పద్మ, రేణుక, మధ్యాహ్న భోజన కార్మికులు రాణి, పద్మ, నాయకులు రామకృష్ణ, వెంకట్రామయ్య, ఆశ వర్కర్ల సంఘం నాయకులు, ఆశవర్కర్ల యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు కిన్నెర అనురాధ, కమల, రాధ, లక్ష్మీ, విజయ, నాగమణి, భవాని, మౌనిక, కొలికపోగు సర్వేశ్వరరావు, ఉదయశ్రీ, నాగేంద్ర, రామేశ్వరి, నాగలక్ష్మి, జయమ్మ, విజయలక్ష్మి, కృష్ణవేణి, లక్ష్మీ, మహేశ్వరి, సుజాత, సీఐటీయూ నాయకులు కె నాగేశ్వరరావు, వజ్జా రామారావు, ఎల్లబోయిన రాధ, వాంకుడోతు కమల, సుజాత, గుంపిడి అంజమ్మ, దేవి, పద్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలు చేయాలి

వైరా రూరల్: సాగు భూమి కేంద్రీకరణ వలన భవిష్యత్‌లో ఆహార భద్రతకు ప్రమాదం ఉన్న నేపథ్యంలో.. తెలంగాణ రైతాంగం సాయుధ పోరాట స్ఫూర్తితో భూ కేంద్రీకరణ వ్యతిరేక ఉద్యమాలు చేపట్టాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. మండలంలోని గొల్లెనపాడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొణిదేన సత్యనారాయణ 24వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. అనంతరం సత్యనారాయణ స్మారక స్థూపానికి పూలమాలలతో నివాళులర్పించారు. కిలారు శ్రీనివాసరావు, కిలారు లక్ష్మీ, రవీంద్ర, రాజబాబు, రాజా, రాము, వెంకట్రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధాన్యం బస్తాలను లోడింగ్ చేయాలి



ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న నంబూరి రామలింగేశ్వరరావు

వేంసూరు: మండలంలోని కందుకూరు, దిద్దెపూడి, భరణిపాడు గ్రామాల్లో కాంటాలు వేసిన ధాన్యం బస్తాలను వెంటనే లోడింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్లమెంట్ ఇన్‌చార్జి నంబూరి రామలింగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, చల్లా అప్పిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

'పంచాయతీ వ్యవస్థను నాశనం చేస్తున్నారు'

వేంసూరు: తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నాశనం చేస్తుందని ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జి నంబూరి రామలింగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని మర్లపాడులో వేంసూరు మండల బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు కేటాయించిన నిధులను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాకు బదిలాయిస్తూ సర్పంచ్‌లను అప్పులపాలు చేస్తుందన్నారు. వెంటనే సర్పంచ్‌లకు నిధులు మంజూరు చేయాలని లేనిఝెడల సర్పంచ్‌లతో కలసి ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి సుదర్శన్‌మిశ్రా, నాయుడు రాఘవరావు, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, రఘునాధరెడ్డి, గొర్లప్రభకర్‌రెడ్డి, మట్టా ప్రసాద్, చల్లా అప్పిరెడ్డి మాదిరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంపై నుంచి పడి వ్యక్తికి గాయాలు

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయికి చెందిన ఎదుళ్ల గోపాలకృష్ణ ద్విచక్ర వాహనంపై శుక్రవారం ఖమ్మం వెళ్తూ ముష్టికుంట్లలోని మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు కింద పడగా తలకు బలమైన గాయమైంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో 108 సిబ్బంది కోట బానుసహాన్, కలసాని వెంకట్రావు చేరుకుని ప్రాథమిక అనంతరం ఆయనను ఖమ్మం తరలించారు.

అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

మధిర: తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతి బీజేపీ కార్యకర్త పనిచేయాలని మధిర అసెంబ్లీ పాలక్ వన్నెంపల్లి పాపన్న, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మధిర పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 7న ఉదయం 10 గంటలకు వర్చువల్‌గా బూత్ అధ్యక్షులతో మాట్లాడతారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, విజయరాజు, సాంబశివరావు, నరసింహారావు, రామ యోగేశ్వరరావు, సోమేశ్వరరావు, నాగభూషణం, ప్రకాష్, నాగేంద్రబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు డబుల్ ఇళ్లు కేటాయించాలి

కారేపల్లి: గిరిజనులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని చీమలపాడు, నానునగర్‌తండా, రంగురాళ్లబోడు రేలకాయలపల్లి శివారు గ్రామాల్లో గిరిజన సంఘ నాయకులు పర్యటించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, కె నరేందర్, వజ్జా రామారావు, రవి, లెనిన్, శోభన్‌నాయక్, రాంకోటి, మంగీలాల్, రమేష్, సైదులు, వీరన్న, సూర్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు విడుదల చేయాలి

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం గ్రామంలోని 5వ వార్డులో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. తాగునీటి సమస్యను పరిష్కరించకపోతే గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఫిర్యాదులో పేర్కొన్నారు. యమాల గోపాలరావు, బండరుపల్లి ముత్తయ్య, గరపాటి ఆశోక్, కొండ రామ కృష్ణ, దొబ్బల కృష్ణయ్య, వెంకటరత్నం తదితరులు ఉన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి



బోనకల్: పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బోనకల్/కల్లూరు: టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి రాంబాబు, కల్లూరు మండలాధ్యక్షుడు రాయల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.విజయ్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో శుక్రవారం మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనవరి 13,14 తేదీల్లో రంగారెడ్డి జిల్లా మన్నెగూడెంలో మహాసభలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు సదాబాబు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రీతం, గుగులోతు రామకృష్ణ, టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యక్షుడు అమర్నాథ్, ఇందుప్రియ, కోశాధికారి శ్రీనివాస్, కార్యదర్శులు రాంబాబు, రాజేశ్వరి, అరుణ, అనురాధ, నిర్మలజ్యోతి, విజయకుమారి, నాగపద్మ, బాలయేసు, రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.